




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 24, జూన్, 2025




# రక్తమోడుతున్న రహదారులు..

ఖమ్మం టూ బోనకల్ నాలుగు లైన్ల రహదారికి మోక్షం ఎప్పుడు..

వివరాలు 2లో..



రామకృష్ణాపురం స్టేజ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న వాగు కల్వర్టు



పందిళ్ళపల్లి గ్రామం వద్ద ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైన రోడ్డు



నామవారం స్టేజి వద్ద నాలుగు రహదారుల కూడలి వద్ద వాహనాల రద్దీ



జగన్నాధపురం బస్టాండ్ వద్ద ప్రమాదకర మూలమలుపు



పందిళ్ళపల్లి వద్ద రోడ్డుకు ఆనుకొని ఉన్న కరెంటు సబ్స్టేషన్

**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. అతివేగం, అజాగ్రత్తతో ఎంతోమంది కన్నవారికి దూరమవడంతోపాటు కట్టుకున్నవాళ్లకు కూడా కన్నీళ్లు మిగిలిస్తున్నారు. మరికొంతమంది అంగవైకల్యంతో ఇంటికే పరిమితమవుతున్నారు. ప్రమాదాల నివారణపై పోలీసులు ఫోకస్ పెట్టకపోవడం వలన ఈ ప్రమాదాలు అధికమవుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. గత కొద్ది రోజులుగా సుమారు 20 మందికి పైగా మృత్యువాత పడ్డారు. జగన్నాధపురం గ్రామం వద్ద జరిగిన ప్రమాదంలో మూడు కుటుంబాలకు చెందిన వారుప్రాణాలు కోల్పోయిన సంగతి మరువకముందే పందిళ్ళపల్లి సమీపంలో రోడ్డు పక్కన ఉన్న వెల్డింగ్ షాప్ వద్ద జరిగిన ప్రమాదంలో జగన్నాధపురం గ్రామానికి చెందిన యువకుడు ప్రాణాలు కోల్పోయాడు.



## పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం

- మారుమూల గ్రామాల రోడ్ల సమస్యను పరిష్కరించాం
- ప్రజారవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ - ఉల్వనూరు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ జనం

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** ప్రతి పల్లెకు ప్రజారవాణా ఆర్టీసీ ప్రయాణ సేవలను అందుబాటులోకి తీసుకువస్తాం అని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఉల్వనూరు ప్రాంతానికి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ సర్వీసులును లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలుత జండా ఊపి బస్ సర్వీసును ప్రారంభించాక మొదటి టికెట్ కొని బస్‌లో అధికారులు, మహిళలతో కలిసి ప్రయాణించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రధాన రోడ్ల సమస్యను పరిష్కరించామని అతి త్వరలో అంతర్గత రోడ్లు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా రవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, ఆర్టీసీ బస్సులు సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.

2లో



## రైతుల ఖాతాల్లో 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, జూన్ -23 :** రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 15 ఎకరాల వరకు వున్న 3 లక్షల 31 వేల 397 మంది రైతులకు 406 కోట్ల 36 లక్షల 62 వేల 570 రూపాయలను రైతు భరోసా వానాకాలం - 2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

8లో

## రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా రూ 9000 కోట్ల రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లాలో ని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

2లో

# రక్తమోడుతున్న రహదారులు

మొదటి పేజీ తరువాయి

తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. అతివేగం, అజాగ్రత్తతో ఎంతోమంది కన్నవారికి దూరమవడంతోపాటు కట్టుకున్నవాళ్లకు కూడా కన్నీళ్లు మిగిలిస్తున్నారు. మరికొంతమంది అంగవైకల్యంతో ఇంటికే పరిమితమవుతున్నారు. ప్రమాదాల నివారణపై పోలీసులు ఫోకస్ పెట్టకపోవడం వలన ఈ ప్రమాదాలు అధికమవుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. గత పదిహేను కొద్ది నెలల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 20 నుంచి 30 వరకు మృత్యువాత పడ్డారు. మరో 20 మంది వరకు కాళ్ళు, చేతులు పోగొట్టుకుని ఇంట్లకే పరిమితమయ్యారు. పందిళ్ళపల్లి వైకుంఠధామం వద్ద కూలి పనులు ముగించుకొని ఇంటికి వెళుతున్న ఖమ్మం వికలాంగుల కాలనీ చెందిన వ్యక్తి లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ క్రమంలో పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఖమ్మం నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న అనంతసాగర్ గ్రామానికి చెందిన వట్టికూటి జగదీష్ ను ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తన స్నేహితుని మృత దేహాన్ని చూసేందుకు హాస్పటల్ కి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన మరో యువకుడు గాయాలపాలై హాస్పిటల్ లో మరణించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతిరోజు ఈ రహదారిపై జరుగుతున్న ప్రమాదంలో ఎందరో యువకులు మృత్యువాతపడ్డారు. మరో కొంతమంది గాయాలపాలై మంచానికే పరిమితమై బతుకు జీవుడా అంటూ బతుకుతున్నారు. ఈ ప్రమాదాల వలన ఎందరో తల్లిదండ్రులకు వారసును కోల్పోతున్నారు. ఈ వరుస రోడ్డు ప్రమాదాల సంఘటనలతో పరిసర ప్రాంత వాసులు ఉలిక్కిపడుతున్నారు. ప్రమాదాలను అరికట్టాల్సిన పోలీసులు చలాన్లపై ఉన్న దృష్టి ప్రమాదాల నివారణపై పెట్టడంలేదనే ఆరోపణలొస్తున్నాయి.

**నాలుగు లైన్ల రహదారికి మోక్షం ఎప్పుడు.......**

అయినప్పటికీ ప్రభుత్వం ఈ రహదారి నాలుగు లైన్ల రహదారిగా విస్తరణతోపాటు అభివృద్ధి చేయడంలో శ్రద్ధ చూపడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలన్నీ అతివేగం, అజాగ్రత్త వల్లనే జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నారు. అతివేగంగా వాహనాలు నడపడం వలన అభం, శుభం తెలియని పక్కవారు కూడా ప్రాణాలు వదులుతున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఈ ప్రమాదాల్లో కొన్ని ప్రమాదాలు మద్యం మత్తులో జరుగగా, మరికొన్ని అతివేగం, అజాగ్రత్త వల్లనే జరిగినట్లు పోలీసులు తెలుపుతున్నారు.

**కన్నవాళ్లకు, కట్టుకున్నవాళ్లకు కన్నీళ్లే......**

ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలది ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మృతిచెందడంతో కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. అలాగే, చేతికందివచ్చిన కుమారులు చనిపోయి వారి తల్లిదండ్రులకు తీవ్ర గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు.

**చలానాలపైనే దృష్టి ప్రమాదాల నివారణపై చర్యలు శూన్యం.....**

ఖమ్మం బోనకల్ ప్రధాన రహదారిపై రోజురోజుకూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ప్రమాదాల నివారణకు పోలీసులు ఫోకస్ పెట్టడంలేదనే ఆరోపణలొస్తున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు చలాన్లపై దృష్టి సారించారు.. సివిల్ పోలీసులు వాహనాల ప్రమాదాలను అరికట్టడంలేదని ఆరోపణలొస్తున్నాయి. ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్లు ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడం, పెట్రోలింగ్ సిబ్బంది లేకపోవడం కూడా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు అనుకుంటున్నారు.

# పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే సుజాత, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, నాయకులు మన్నెం వెంకన్న, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాస్, చెరుకూరి శేఖర్ బాబు, వైఎస్ గిరి, కొంగర అప్పారావు, ఎండీ గౌస్ ఎస్ ఏ రెహమాన్, కరీం, లాసింగ్, రామాచారి, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి దుర్గా మహేష్, కొమిర్రాజు విజయ్, రాము, శాంతి వర్ధన్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం 4గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆడియో, వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయినదో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# నకిలీ విత్తనాలు అమ్మే వారిపై చట్టపైనమైన చర్యలు తప్పవు





**నకిలీ విత్తనాలు అమ్మిన వారి లైసెన్స్ రద్దు : యునరసింహారావు**

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, అలాగే వారి డీలర్ షిప్ లైసెన్సును రద్దు చేయటం జరుగుతుందని కొత్తగూడెం సహాయ వ్యవసాయ సంచాలకులు యు నరసింహా రావు హెచ్చరించారు. సోమవారం మండలంలోని ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో డివిజన్ స్థాయి ఎరువులు పురుగుమందులు విత్తనాలు కొనుగోలు చేసే డీలర్లు, ఆరు మండలాల వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ డీలర్లు అందరూ విధిగా స్టాక్ బోర్డ్స్ రిజిస్టర్స్ ఇన్వాయిస్ రైతు వారి సేల్స్ రిజిస్టర్ తప్పని సరిగా ప్రదర్శించాలని తెలిపారు. రైతులకు విధిగా బిల్లులు నిర్దేశించిన ప్రొఫార్మాలో ఇవ్వాలని తెలిపారు. దుకాణంలో ఎటువంటి సరియైన లేబుల్ గాని బ్లూ సీడ్ గాని ఎక్స్పైరీ అయిన కెమికల్స్ గాని ఉండరాదని నిర్దేశించారు. ఒకవేళ ఉంటే ప్రొఫార్మా కలిగిన రిజిస్టర్లో అమ్మకాలు అమ్మకానికి లేవని తెలియజేయాలన్నారు. లైసెన్సు మంజూరు చేసిన అడ్రస్ లోనే అమ్మకాలు జరపాలని, ఎరువుల తనిఖీకి వచ్చినప్పుడు సంబంధిత ఓ ఫార్మ్స్ ఇంక్లూడ్ చేసుకొని ఉండాలన్నారు. తనిఖీ సమయంలో పీవోఎస్ మిషన్స్ లో భౌతికంగా ఉన్న స్టాక్ కి సరిగా ఉండాలి, ఈపాస్ మిషన్స్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**చిత్రపటానికి నివాళులర్పించిన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** భారతదేశాన్ని విడగొట్టే 370 జీవోను వ్యతిరేకిస్తూ పోరాటం చేసి భారతసమాఖ్య విఘాతాన్ని అడ్డుకునే ప్రయత్నంలో ప్రాణాలు వదిలిన మహానాయకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలపరిధిలోని సీతారాంపురంలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ నాడు శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370 జీవోను రద్దు చేసి నెరవేర్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కోకన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, శక్తి కేంద్ర ఇంచార్జ్ మాలోత్ మహాలక్ష్మి, వినోద్ కుమార్, దినేష్, లక్ష్మణ్ లక్క, హేమీ, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాల 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**లక్ష్మీదేవి పల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో త్రివేణి పాఠశాల 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, గౌరవ సలహాదారుడు గొల్లపూడి ప్రకాశరావు పాల్గొన్నారు. గడిచిన 31వ సంవత్సరాలలో సాధించిన విజయ పరంపర పుస్తక ఆవిష్కరణ నలుగురు డైరెక్టర్ల సమక్షంలో జరిగినది. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డా? గొల్లపూడి వీరేంద్రచౌదరి మాట్లాడుతూ ఈ విజయాత్రను మున్ముందుకు సాగించి అత్యున్నత ఫలితాలతో శిఖరాగ్రాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి-కృష్ణవేణి డైరెక్టర్ జి.జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, వై.వెంకటేశ్వరావు, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, చీకటి అప్పారావు, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దమ్మపేట పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

**మొక్కను నాటిన ఎస్సై..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ క్రమంలోనే పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు, గ్రామస్తులకు మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన కలిగించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు యువత బానిసై ప్రాణాలు కోల్పోతున్నారని కన్న తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని యువత జీవనం సాగించాలని, మత్తు పదార్థాలకు బానిసలు అయితే జీవితం అంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోరం



ఇల్లందు,సూర్య(మేజర్‌న్యూస్‌)– ఇల్లందు మండలంలోని రాఘుబోయిన గూడెం, సుదిమెళ్ళ, బాలాజీ నగర్, సుభాష్ గ్రామపంచాయతీలోని పలు ఇందిరమ్మ ఇళ్లకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులో ఉన్నప్పటికి పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గ్రామాలలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని,సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో గెలుపించి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మెన్ బానోత్ రాంబాబు,మండలం మాజీ ఎంపిపి,వైస్ ఎంపిపి చీమల నాగరత్నం,మండల రాము,మోకాళ్ళ వెంకటమ్మ, ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులు కాకాటి భార్గవ్, పూనెం సురేందర్, శివ,తాటి భిక్షం, సొసైటీ చైర్మెన్ మెట్ల క్రిష్ణ, ప్రసన్న కుమార్ యాదవ్, ధనుంజయ్, అరెం కిరణ్, మాజీ సర్పంచులు కల్తి పద్మ, పాయం స్వాతి, చీమల వెంకటేశ్వర్లు, కునుసోత్ రాము ,చెన్నూరి క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా "ఒలంపిక్ డే" రన్

**డివైఎస్‌ఓ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్**

**పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని కలెక్టర్ జితేష్ పాటిల్**





కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ ) – ఒలంపిక్ డే రన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివైఎస్ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు.ఈ ఒలంపిక్ డే రన్‌కు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొని ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించారు. ఒలంపిక్ రన్ రైల్వే స్టేషన్ దగ్గర ప్రారంభమై బస్టాండ్ అమరవీరుల స్తూపం వద్దనుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ఈ ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ, క్రీడలు నిత్యం ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, శరీర దారుఢ్యం తో పాటు, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. అలాగే క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో నిలిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు.ఈ ఒక్క రన్ లో ఉత్సాహంగా పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, పీఈటీ, పీడీలు, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పైఅవగాహన సీఐ



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రమైన టేకులపల్లి లోని మహాత్మా గాంధీ బాబు పూలే బిసి గురుకుల పాఠశాల ఆవరణలో టేకులపల్లి సిఐ తాటిపాముల. సురేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై సోమవారం అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు ,ఆరోగ్యం ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి జీవితాలను ఆనందమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై .ఏ .రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో నాయకులు కార్యకర్తలు విఫలం





**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవేదన...**

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్‌) – ఏ ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విఫలమయ్యారని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను మనమే గుర్తించకపోతే ఎలా.. అని పార్టీ నాయకులను కార్యకర్తలను ప్రశ్నించారు.మండల కేంద్రంలోని స్థానిక సొసైటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రైతు భరోసా ఆనందోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసే కార్యక్రమం సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ విడతల ద్వారాగా రైతులకు రైతు భరోసా పైకాన్ని రైతుల ఖాతాలలో జమ చేయడం పట్ల ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో చిన్నపాటి అభివృద్ధి చేస్తేనే ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంతో అట్టహాసంగా పండగ వాతావరణం నెల కొల్పేవారని కానీ ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చేసిన కార్యకర్తలకు, నాయకులకు కనిపించకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని అత్యధిక స్థానాలలో గెలుపొంది తమ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశలోనే పూర్తిస్థాయిలో రైతు భరోసా కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నియోజకవర్గ రైతులందరూ కలిసికట్టుగా నాగళ్ళతో అరక దున్నే కార్యక్రమం త్వరలోనే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వర రావు, మార్కెట్ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు,మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రగోర్ల రాధాకృష్ణ,పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, శ్రీరాముల ప్రసాద్, దొడ్డా భాస్కరరావు, యువజన నాయకుడు కాక రమేష్, అత్తులూరి వెంకటరామారావు, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, సొంగా యేసుమణి, బచ్చు సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంస్థా గత ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి..







**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి**

**భద్రాచలం అభివృద్ధి పట్ల పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**పోలవరం ముంపు పై రేవంత్ సర్కార్, కేంద్ర, ఏపీ ప్రభుత్వాలతో చర్చలు జరపాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు- రాష్ట్ర నాయకులు ఏ జె రమేష్**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– త్వరలో జరగబోయే సంస్థా గత ఎన్నికల్లో భద్రాచలం పట్టణంలో సిపిఎం సత్తా చాటాలని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణంలో రెండు రోజులు జరిగే సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ చంద్రరావు భవన్ సోమవారం ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి శిక్షణ తరగతులు ప్రారంభించారు. పార్టీ నిర్మాణం,పని పద్ధతులు అంశాన్ని కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు ప్రసంగించగా పార్టీ కార్యక్రమం అఖిలభారత మహాసభల తీర్మానంను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తెలియజేశారు.ఈ నేపథ్యంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని విమర్శించారు.. భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని, పోలవరం సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కేంద్రంతో, ఏ.పీ ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే. రమేష్ మాట్లాడుతూ రోజురోజుకి ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయన్నారు. అసమానతలు లేని సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. రెండు రోజులపాటు జరిగే పార్టీ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డి సీతాలక్ష్మి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు, ఎస్ భూపేంద్ర, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్ సిహెచ్ మాధవరావు, కొలగాని రమేష్, ఎస్ అజయ్ కుమార్, కనక శ్రీ, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల జాతరను విజయవంతం చేయాలి

**కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు బాడిషా శంకర్రావు**



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ఈ నెల 26వ తేదీనలోయర్ ట్యాంక్ బండ్ కనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనాలు పండుగకు కుమ్మరులు హాజరై జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాడిష శంకర్ రావు పిలుపునిచ్చారు.బోనాల పండుగను పురస్కరించుకొని పాల్వంచ బొల్లూరు గూడెం కుమ్మరి సంఘం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాడిషా శంకర్రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ తొలి బోనాలు సమర్పించే కార్యక్రమానికి కుమ్మరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ కోరంపల్లి కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరంపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రావులపెంట సైదులు, మండల శాఖ కార్యదర్శి హనుమంతరావు, బాడిష ప్రవీణ్ కుమార్, రాము, రాంబాబు, పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీ సమస్యలపై ధ్వజమెత్తిన బిఆర్ఎస్





## కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, దిండిగల రాజేందర్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకుఇల్లందు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ శ్రేణులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అంకుశవాలి కి వినతి పత్రాన్నిఅందజేశారు.ఈ సందర్భంగా హరిప్రియ, దిండిగాల రాజేందర్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు మాట్లాడుతూ..ఆనాటి గులాబీ పార్టీ పాలనలో ఇల్లందు మున్సిపాలిటీ కళకళలాడిందని నేడు కనీసం వీధి దీపాలు వెలగకుండా, వార్డులలో పారిశుధ్ధ్య సమస్యలను పట్టించుకోకుండా ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలించి ప్రజారోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉందని ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పాలనలో మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్లు నిర్వహించే ఎప్పటికప్పుడు సమస్యలను సమీక్షించడం జరిగిందని కానీ నేడు ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య అసలు అధికారులతో రివ్యూ మీటింగులు నిర్వహిస్తున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో విధులు మంజూరు అయ్యి టెండర్లు పిలిచిన పనులను వదిలిపెట్టి కొత్త పనులకు ప్రపోజల్ పెట్టడం అనేది విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఆనాడు డిఎంఎఫ్టి నిధుల నుండి దాదాపు 20 కోట్ల రూపాయల నిధులతో ఇల్లందు పట్టణాన్ని సుందరీకరించామని అటువంటి పట్టణాన్ని నేడు అ ం ద,´ కా ం´ ం లో నిలుపుతున్నారని అన్నారు. పరిపాలన గాలికి వదిలేసి కేవలం ఫోటోలకే ఫోజులిస్తున్నారు తప్ప చేసింది ఏదీ లేదని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో కూడా నిజమైన అర్హులకు లబ్ధిదారులకు ఏ విధమైన మేలు జరగకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేసి, పైగా పైలట్ ప్రాజెక్ట్ అంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అసలు పైలెట్ ప్రాజెక్టు అంటే అర్థం తెలుసా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డులలో నెలకొన్న పారిశుధ్యల్ని వీధి దీపాల సమస్యలు మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ,11 వార్డు మాజీ కౌన్సిలర్ జెకె శ్రీను, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ సెంట్రల్ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, రాచపల్లి శీను, బరావత్ లాల్ సింగ్, నారపాక వసంతరావు,మున్సిపల్ మాజీ వార్డ్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, ఎలమందల వాసు, తోట లలిత శారద, సామల మాధవి,రవితేజ, కడగంచి వీరస్వామి, సంద బిందు ప్రవీణ్, చీమల సుజాత రమేష్, పోబోలు కిరణ్, వాంగుడోత్ తార, లాలు, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కోకు సరిత, ఉపాధ్యక్షురాలు కడగళ్ల, నారాయణమ్మ, పింకీ లోదు, మదర్ బి, కుమారి మౌనిక, రెహానా, వందన, లక్ష్మి, సుకన్య, గీత ఊర్మిళ, విజయ, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, సన రాజేష్, ఎస్.కె చాంద్ పాషా, నెమలి నిఖిల్, ఎస్ కే సర్దార్, సయ్యద్ బాబా, మసూద్ రబ్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి,లలిత్ కుమార్ పాసి, సుందరగిరి శీను, వైకుంఠం, కిషన్ పాసి,వార రమేష,పరికపెల్లి రవి, బొడ్డుపల్లి సతీష్ కొండూరు రవికాంత్ ,దుంపటి కృష్ణయ్య,గడ్డి శ్రీను, కుక్క రాము, సయ్యద్ బాబా, మీరజ్ బేగ్, బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే మంజూరు చేయాలి



## కొత్తగూడెం కార్పొరేషన్ లో పారిశుధ్ధ్య పనులు మెరుగుపరచాలి

### మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలి

### కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) –** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే మంజూరు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పేర్కొన్నారు.సోమవారం భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచన మేరకు కొత్తగూడెం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అనంతరం కొత్తగూడెం కార్పొరేషన్ మేనేజర్ ప్రసాద్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యన్ని మెరుగుపరచాలన్నారు. వెంటనే దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించాలని సూచించారు. కొత్తగూడెం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని కోరారు. అన్ని వీధుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, డ్రైనేజీలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలన్నారు. మిషన్ భగీరథ పథకం కోసం ఎక్కడికక్కడ పైప్ లైన్ ల కోసం తవ్విన గుంటలను పూడ్చి రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, తవ్విన గుంటల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని సీఎం రేవంత్ రెడ్డి మరిచారని విమర్శించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. ఈ నిరసన ధర్నాలో మాజీ కౌన్సిలర్లు ప్రసాద్, పల్లపు రాజు, మైనారిటీ సెల్ నాయకులు ఖాజా భక్ష్, మునీర్, హుస్సేన్, ఎస్సీ సెల్ రామిళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, అజ్మీరా విజయ్, రాజ మల్లయ్య, షమ్మీ, మొయినుద్దీన్, సూరి, అశోక్, నగేష్, బాబు జానీ, నాగ రాజు, మజీద్, అన్వర్ ఖాజా, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్,వెంకట రమణ,రమేష్ శ్రీదేవి, శైలజ, కోమల, శ్రీనిజ, సుందర్ పాసి, టింకు, సోనీ పాసి, సౌజన్య, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ,జి విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, ఖరుణ్నిసా, షణ్ముఖ, సిద్ధు, బన్ను, అమన్, తదితరులు పాల్గొన్నారు.



# గూడెం ప్రజల కరెంట్ కష్టాలు తీరేది ఎన్నడూ..?

### అప్రకటిత కరెంట్ కోతలు నివారించండి

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

### చెవిలో పూలు,ప్లకార్డులతో వినూత్న నిరసన



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్తు కోతలను నివారించాలని యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని భజన మందిరం ఎదురుగా గల విద్యుత్ డివిజన్ ఇంజనీరు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి చెవిలో పూలు, చేతిలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయని చంటి పిల్లలు, ముసలి వారు ఎండలకు ఉక్కపోతలకు బయట ఉండే పరిస్థితులు లేవన్నారు. ఇంట్లో ఉందామనుకుంటే పగలు, రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 20 సార్లకు పైగా అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్తు అధికారులు,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని లేని యెడల భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, తడికమల్ల దిలీప్, సంజీవ్, బరిగడి అచ్చయ్య, శరత్, దనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ పనులను నిలిపివేయండి..

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఆర్టీసీ అధికారులు మండల కేంద్రంలోని ఉన్న బస్టాండ్ లో పెట్రోల్ బంక్ పెట్టుకోవడానికి కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు లీజ్‌కు ఇచ్చిన నేపథ్యంలో లీజుకు తీసుకున్న వ్యక్తులు వారి ఇష్టానుసారంగా బస్టాండ్ ను పూర్తిగా ఆక్రమించి బస్సులు లోపలికి రాకుండా పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం పెద్ద పెద్ద గోతులు తవ్వి బస్టాండ్ ను పూర్తిగా ఆక్రమణ చేసిన క్రమంలో స్థానికులు ఆగ్రహించి ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు సమాచారం అందించారు.ఈ దిశలోనే బస్టాండ్ వద్దకు ఎమ్మెల్యే చేరుకొని బస్టాండ్‌లో పెద్ద పెద్ద గోతులు తీసి ఉండటం చూసి అక్కడున్న ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టనుసరంగా బస్టాండ్‌ను ఆక్రమణ చేయటం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ లో పెట్రోల్ బంక్ పనులను వెంటనే నిలిపివేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. స్థానికులు పెద్ద మొత్తంలో బస్టాండ్ వద్దకు చేరుకొని బస్టాండ్ లో పెట్రోల్ బంకు పనులు నిలిపివేయకపోతే సహించేది లేదని మండల కేంద్రంలో ప్రజలకు ఉపయోగపడే బస్టాండ్ ను పెట్రోల్ బంకు ఏర్పాటుకు లీజ్ ఇవ్వటంపై స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్ బంకు పనులు జరగనివ్వమని అడ్డుకున్నారు.

### బస్టాండ్ లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు గ్రామపంచాయతీ తీర్మానం ఎలా ఇచ్చారు?

బస్టాండ్‌లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థానికులకు సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ తీర్మానం ఎలా ఇస్తారంటూ స్థానికులు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. గతంలో బస్టాండ్ లోపలకు బస్సులు రావడం లేదని దీనివల్ల ప్రయాణికులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తెలిపినప్పటికీ మందలపల్లి నుండి దమ్మపేట బస్టాండ్ కు బస్సులు రావాలంటే ఆర్టీసీకి నష్టం వాటిల్లుతుందని దానివల్లే బస్సులు నడపడం కుదరదని చెప్పిన అధికారులు ఇప్పుడు బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు లీజుకు ఎలా ఇచ్చారో తెలపాలని పట్టణవాసులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ అధికారులు అనుమతులు ఇవ్వడం పట్ల స్థానికులు అధికారులపై గుర్రుగా ఉన్నారు. పెట్రోల్ బంకు పనులను జరగనివ్వమంటూ స్థానికులు తేల్చి చెప్పారు.

# అనారోగ్యంతో హెూంగార్డ్ శివ శంకర్ మృతి

**– విచారం వ్యక్తం చేసిన సీఐ ముత్తిలింగం, ఎస్ఐ కె. వెంకటేష్.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వి ఎం బజర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న విస్సన్నపేట మండలం తోవచిలక గ్రామానికి చెందిన హెూంగార్డు మెండెం శివ శంకర్ (38) సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. గత పది సంవత్సరాలుగా వియ్యం బంజర పోలీస్ స్టేషన్లో పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూనే విధులు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున ఆరోగ్యం క్షీణించి మృతి చెందారు. శివశంకర్ మరణ వార్త తెలిసి సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, పోలీస్ స్టేషన్ సిబ్బంది తోవచిలక గ్రామం చేరుకుని శివశంకర్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఎస్ ఐ కే. వెంకటేష్, ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది శివ శంకర్ మూర్తి పట్ల విచారణ వ్యక్తం చేశారు. శివ శంకర్ అకాల మృతి పట్ల సీఐ ముత్తిలింగం విచారణ వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతిని తెలియజేసి ఆర్థిక సహాయాన్ని అంది ంచారు. ప్రేమ వివాహం చేసుకున్న శివ శంకర్ కి భార్య పర్వీన్, కుమార్తె సన ఉన్నారు. కుమార్తె ఏడవ తరగతి చదువుతుంది. మండల ప్రజలకు తలలో నాలుకల వ్యవహరించిన హెూంగార్డు శివశంకర్ మరణ వార్తతో పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# గ్లోబలైజేషన్ వద్దు లోకలైజేషన్ ముద్దు

**–అమెరికాకులొంగిపోతున్నమోడీప్రభుత్వం**
**–బిజెపిని నిలువరించడం, ఓడించడమే ప్రధాన ఎజెండా**
**–కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు విస్తృతంగా పోరాటాలు**
**–సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**




**వైరా సూర్య మేజర్ న్యూస్::**

గ్లోబలైజేషన్ వద్దు. లోకలైజేషన్ ముద్దు అంటూ అమెరికా ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం ప్రకటించి దిగుమతిపై విపరీతంగా సుఖాలు విధిస్తుందని, అమెరికాకు మోడీ ప్రభుత్వం పూర్తిగా లొంగి పోతుందని, బిజెపిని నిలువరించడం, ఓడించడమే ప్రధాన ఎజెండా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల కోసం విస్తృతంగా పోరాటాలు రూపొందించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. సోమవారం జరిగిన వైరా పట్టణం, కొణిజర్ల మండలం సిపిఐ(ఎం) పార్టీ సభ్యులు రాజకీయ శిక్షణా తరగతుల్లో "పార్టీ కార్యక్రమం – సిపిఐ(ఎం) విశిష్టత " పాఠ్యాంశం కామ్రేడ్ పోతినేని సుదర్శన్ రావు, "రాజకీయ తీర్మానం" పాఠ్యాంశం కామ్రేడ్ నున్నా నాగేశ్వరరావు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్యం, ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ సహజ వనరులను దోపిడీ చేసిన సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలలో ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నాయని, అమెరికా, జపాన్, జర్మనీ, ఆస్ట్రేలియా తదీతర పెట్టుబడిదారీ దేశాలలో పేదరికం, అసమానతలు, ఆకలి పెరిగిందని అన్నారు. అప్పులు, నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరగటంతో లోకలైజేషన్ వైపు మొగ్గ చూపుతున్నాయని అన్నారు. అమెరికా తన 36 లక్షల కోట్ల డాలర్ల అప్పు, లోటు బడ్జెట్ రెండు లక్షల కోట్ల డాలర్లకు పెరగటంతో దిగుమతులపై విపరీతంగా పన్నులు విధిస్తుందని విమర్శించారు. అమెరికా ఆధిపత్యాన్ని, సుంకాలను చైనా చాలెంజ్ చేస్తున్నా, భారత ప్రధాని మోడీ మోడీ కనీసం నోరు మెదపకుండా లొంగిపోతున్నారని హెద్దేవా చేశారు. అమెరికాను సమర్థిస్తున్న మోడీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై సుఖాలు తగ్గించడానికి ఒప్పుకున్నాడని, దీనివలన పత్తి, మొక్కజొన్న, గోధుమ, కోడి కాళ్లు అమెరికా నుండి దిగుమతి అయితే మన వ్యవసాయ రంగం దివాలా తీస్తుందని, రైతుల తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ హిందువులు, ముస్లింల మధ్య ఘర్షలను సృష్టిస్తూ బిజెపి రాజకీయం చేస్తుందని, దక్షిణ భారతదేశంలో బలం పెంచుకోవడానికి, ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీయటానికి ఒకే దేశం, ఒకే ఎన్నిక పేరుతో దక్షిణ భారతదేశంలో బలం పెంచుకోవడానికి, ప్రాంతీయ పార్టీలను దెబ్బ తీయటానికి కుట్ర చేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం, మోడీ అనుసరిస్తున్న విధానాలు సమైక్య స్ఫూర్తికి, రాష్ట్రాల హక్కులకు పెద్ద దెబ్బ అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తెచ్చారని, దేశంలో నిరుద్యోగం, పేదరికం, అసమానతలు ఆకలి, ధరలు పెరుగుదలను పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపిని నిలువరించడం, బిజెపిని ఓడించడమే ప్రధాన ఎజెండాగా పార్టీ శ్రేణులు పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో విఫలం చెందిందని, రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా అందరికీ అందలేదని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, కూలీలకు 12,500, మహిళలకు 2,500 రాలేదని, పెన్షన్లు 4 వేలకు పెరగలేదని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న కాలంలో విస్తృతంగా పోరాటాలు చేస్తామని తెలిపారు. రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు వ్యవహరించారు. క్లాసులు ప్రారంభలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు దుళిపాళ్ళ వెంకటేశ్వరరావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, వైరా డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, తూము సుధాకర్, వైరా పట్టణం, కొణిజర్ల మండలం కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మతం, మతోన్మాదం దేశ అభివృద్ధి కి తిరోగమనం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



దేశంలోని ప్రతిమతం ఇతర మతాలోని వ్యక్తులపై దాడులకు పురిగొలిపి మతోన్మాదాన్ని సృష్టించేందుకు పూనుకోదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విటల్ రావు అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలంలోని లంకపల్లి లో సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మతాలు, కులాలు ప్రపంచంలో ఏ దేశంలో లేవన్నారు. హిందూ మతం పేరుతో రాజకీయంగా ఎదిగిన బిజెపి నేడు అనేక మైనార్టీ మతాలపై తన పెత్తనాన్ని చాలా ఇస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని, ఈ సందర్భంగా వివరించారు. పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి మార్క్సిజం వల్లే సాధ్యమని పెట్టుబడిదారులు బూర్జివశక్తులకు పాలకులు అంటగాగినంత కాలం దేశ ఆర్థిక అభివృద్ధి తిరుగమన దిశ వైపు మారుతుందన్నారు. పార్టీ సభ్యులు రాజకీయంగా సామాజిక స్పృహను అంచనా వేస్తూ సిపిఎంపార్టీ పెరుగుదల కోసం కృషి చేయాలని జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ అన్నారు. పార్టీ నిర్మాణం పని పద్ధతులను ఈ సందర్భంగా ఆయన బోధించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, డివిజన్ కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, తడికమల్ల చిరంజీవి, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

# తాడిచెట్టు మీద నుంచి జారిపడి కల్లుగీత కార్మికుడు మృతి

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**




ఖమ్మం రూరల్ మండలంలో కామంచికల్ లో తాటి చెట్టు మీద నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన బాల నాగన్న గ్రామలో కల్లు గీస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8 గంటలకు కలు గీసేందుకు వెళ్లిన నాగన్న సమయం దాటుతున్న తిరిగి రాకపోయేసరికి భార్య నాగమణికి అనుమానం వచ్చి తాటి చెట్ల వద్దకు వెళ్ళింది. అప్పటికే చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు జాతి కింద పడ్డాడు. నాగన్న తలకు కాలుకి బలమైన గాయాలు కావడంతో పాటు చెవు నుంచి రక్తం కారుతుండగా వెంటనే స్థానికులు సహాయంతో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. నాగన్న అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మృతుడు నాగన్నను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ముష్కరాజ్ తెలిపారు.

# సాయి ప్రభాత్ నగర్ కాలనీవాసుల పెద్దమనుసు

**– గుడిని తొలగించి ఫ్లాట్ను యజమానికి అప్పగించేలా ఏకగ్రీవ తీర్మానం**

**ఖమ్మంరూరల్ సూర్య మెజార్ న్యూస్ :**



పొరపాటున ఓ ఫ్లాట్లో నిర్మించిన ముత్యాలమ్మ గుడిని తొలగించి, సంబంధిత ఫ్లాట్ను యజమానికి అప్పగించేలా ఓ కాలనీవాసులు ఏకగ్రీవ తీర్మానం చేసి పెద్ద మనసు చాటుకున్నారు. వివరాలోకి వెళితే... ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పెద్దత ండలో గల సాయిప్రభాత్నగరా కాలనీవా ులు 2018లో గజ్జవెల్లి దుర్గా రాణికి సంబంధించిన ప్లాట్లో గుడిని నిర్మాణం చేశారు. దీనిపై సదరు ఫ్లాట్ యజమాని కోర్టును ఆశ్రయించి అట్టి స్థలం వారిదిగా జడ్జిమెంట్ను పొందారు. ఈ నేపథ్యంలో కాలనీవాసులు సదరు ఫ్లాట్ యజమానికి స్థలాన్ని తీసుకోవాల్సిందిగా తీర్మానం చేసి ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ ముష్కరాజుకు అందజేశారు. కాగా ఫ్లాట్ను అప్పగించవద్దని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఓ నేత అడ్డుకునేందుకు విఫలయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి...

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

పేకాట స్థావరంపై సోమవారం స్థానిక ఎస్సై కవిత సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో పదిమంది వ్యక్తులు 7000 నగదు స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు

# 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..

**వేంసూరు మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న 10 కింటాళ రేషన్ బియ్యాన్ని పోలీసులు సమాచారం మేరకు సోమవారం పట్టుకున్నట్లు ఎస్సై కవిత తెలిపారు. చోడవరం నుంచి ఆటోలో సత్తుపల్లి తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా దుద్దేపూడి గ్రామంలో తరలించేందుకు ఇంటిముందు రోడ్డుపై ఉంచగా వాటిని కూడా పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు...

# ఘనంగా త్రివేణి ఆవిర్భావ దినోత్సవం








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో త్రివేణి విద్యాసంస్థల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఖమ్మం టౌన్ సూర్య న్యూస్
తెలంగాణ ప్రాంతంలో కొత్తగూడెం పట్టణంలో విద్య సేవ చేయాలనే సంకల్పంతో పురుడు పోసుకున్నది త్రివేణి విద్యాసంస్థ. 32 ఏళ్ల విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు త్రివేణి సొంతం. బోధనాభ్యాసన కార్యక్రమంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ప్రముఖమైంది అయితే అందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయుల అవసరం ఎంతో ఉంది. సరిగ్గా ఇది గుర్తించిన త్రివేణి యాజమాన్యం అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత శాస్త్రీయమైన విద్యా విధానాలతో పాఠ్యాంశాల బోధన వలన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో త్రివేణి పాఠశాల తన యొక్క ప్రత్యేకతను నిలుపుకొని అగ్రస్థానంలో నిలిచింది అని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో తెలియచేసారు. డిజిటల్ క్లాస్ రూమ్స్, యాక్టివిటీ బేస్డ్ ఎడ్యుకేషన్, ఐఐటి ఫౌండేషన్, ఐఐటి ఇంపాక్ట్, ఇగ్నైట్ ఎడ్యుకేషన్ సిస్టం, మొదలైన కార్యక్రమాలతో విద్యారంగంలో ఎప్పటికప్పుడు నూతనంగా వస్తున్న విధానాలను అందిపుచ్చుకుంటూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణను అందిస్తున్నది త్రివేణి పాఠశాల. అత్యుత్తమ సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్, అపారమైన పుస్తక సంపదతో గ్రంథాలయం త్రివేణి పాఠశాల ప్రత్యేకత అని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ గణితం సులభంగా నేర్చుకోవడం కోసం అబాకస్, ముందు జరిగిన తరగతులకు సంబంధించిన అంశాలను వెంటనే రివిజన్ చేసుకోవడం కోసం స్టడీ అవర్ ప్రోగ్రాం, వీటితో పాటుగా వేకప్ కాల్స్, గేమ్స్ అండ్ డ్రాయింగ్ కల్చరల్ ఆక్టివిటీస్, ఇంట్రా అండ్ ఇంటర్ హౌస్ కాంపిటీషన్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం నిరంతరం త్రివేణిలో జరుగుతూనే ఉంటుంది. అంతేకాక విద్యార్థుల రక్షణ ప్రధాన అంశంగా వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం కోసం త్రివేణి అన్ని క్యాంపస్లు కూడా క్లోజ్డ్ సర్క్యూట్ కెమెరాలతో పర్యవేక్షించడం జరుగుతుంది. ప్రాథమిక దశ నుంచి విద్యార్థులకు ఆచరణాత్మక పద్ధతిలో బోధించడం కోసం ఫీల్డ్ ట్రిప్స్ తరచుగా నిర్వహించడం త్రివేణి ప్రత్యేకత అని తెలియచేసారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నా త్రివేణి విద్యాసంస్థలు 1994వ సంవత్సరం జూన్ 23వ తేదీన నూట ముప్పై ఐదు మంది విద్యార్థులతో ఆరుగురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో ప్రారంభమై నేడు దాదాపు 13 వేలకు పైగా విద్యార్థులు 1000 మందికి పైగా బోధన బోధ నేతర సిబ్బంది 15 బ్రాంచ్ లు 24 క్యాంపస్లతో ఐదు జిల్లాల్లో త్రివేణి విద్యాసంస్థలు విద్యారంగంలో చేస్తున్న కృషి ఫలితంగా రాష్ట్రస్థాయిలోనూ జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ఫలితాలను త్రివేణి విద్యార్థులు సొంతం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం పదో తరగతి మార్కుల విధానంలోనూ అత్యధిక మార్కులను సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించింది త్రివేణి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిభా అవార్డులు కూడా అనేకం త్రివేణి విద్యార్థులకు లభించాయి .ప్రతి సంవత్సరం ఐఐటి జేఈఈ పరీక్షలలో జాతీయస్థాయిలో అత్యుత్తమమైన ప్రతిభ కనబరుస్తూ పదిలోపు ర్యాంకులను సొంతం చేసుకుంటున్నారు త్రివేణి విద్యార్థులు. దేశవ్యాప్తంగా ఉన్న అనేక ట్రిబుల్ ఐటీలు ఐఐటీలు ఎన్ఐటీలు మొదలైన ప్రతిష్టాత్మక విద్యాసంస్థలలో త్రివేణి విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా చేరి చదువుకుంటున్నారు. త్రివేణి పాఠశాలలో చదువుకొని అమెరికా లాంటి దేశాలలో స్థిరపడిన త్రివేణి పూర్వ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇలాంటి ప్రత్యేకతలు ఉన్న త్రివేణి పాఠశాల 1993వ సంవత్సరంలో అత్యుత్తమ విద్యని గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా అందించాలని సంకల్పంతో చిన్ననాటి చదువు ముందు కాలానికి వెలుగు అనే లక్ష్యంతో గొల్లపూడి జగదీష్ కోటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వరరావు డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి లు డైరెక్టర్లుగా కలిసి కృష్ణవేణి జూనియర్ కళాశాలను స్థాపించి జూనియర్ కళాశాల కంటే పాఠశాల రంగంలో విద్యార్థులకు ఎక్కువగా అండగా నిలువవచ్చు అనే సంకల్పంతో త్రివేణి పాఠశాలను నెలకొల్పడం జరిగింది.

అట్టి ఈ త్రివేణి విద్యాసంస్థలు ఈరోజు దినదిన ప్రవర్తమానమై అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయిలో ప్రఖ్యాతిగాంచిన విద్యా సంస్థగా వెలుగొందుతున్నది. గ్రామీణ స్థాయిలోనూ వజ్రాలాంటి విద్యార్థులను సమాజానికి అందించిన త్రివేణి పాఠశాల దినదిన ప్రవర్తమానమై భవిష్యత్తు తరాలకు ఆధారమై అత్యుత్తమ ఫలితాలతో అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాలని కోరుకుం%జ%దాం అని పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ అన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేత వీరభద్రరావును అభినందించిన లోటస్ కాలనీవాసులు



**ఖమ్మం,. టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఆదివారం 60 సంవత్సరాల కేటగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో మొదటి ప్రైజ్ గెలుచుకున్న రిటైర్డ్ ఏఎస్సై అల్లు వీరభద్ర రావును ఖమ్మం నగరం బోనకల్ రోడ్డు లోని లోటస్ కాలనీవాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతుల ఖాతాల్లో 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 15 ఎకరాల వరకు వున్న 3 లక్షల 31 వేల 397 మంది రైతులకు 406 కోట్ల 36 లక్షల 62 వేల 570 రూపాయలను రైతు భరోసా వానాకాలం - 2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సారథి నగర్ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం మరియు సీమంతం కార్యక్రమం

### - పాల్గొన్న కార్పొరేటర్ శ్రీమతి కన్నం వైష్ణవి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
స్థానిక 46 డివిజన్ పరిధిలోని సారథి నగర్ లో అంగన్ వాడి కేంద్రంలో ఈరోజు అక్షరాభ్యాసం మరియు సీమంతం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగిస్తుందని సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళలకు చిన్నారులకు పోషణ సామాగ్రి అందించబడతాయని, ప్రతిరోజు కార్యకలాపాలు నిర్వహిస్తూ చిన్నారులను ఉత్సాహపరుస్తూ వారికి జీవనశైలికి సంబంధించి అనేక విషయాలు తెలపడం జరుగుతుందని వారు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించి తదనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి సహకారంతో డివిజన్లో అంగన్వాడి కేంద్రాలకు శాశ్వతభవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు , అంగన్వాడీ టీచర్లు శ్రీలత, రేణుక, చిన్నారులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల కోరికలు పరిష్కరించాలి

### -తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**
భారత ప్రధానమంత్రి కి పెన్షనర్ల మహా విజ్ఞాపన పత్రం సమర్పణ పార్లమెంటులో 25.03.2025న కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రూల్స్ లో కొన్ని మార్పులు చేస్తూ...తేదీ 01.01. 2026 కు పూర్వం రిటైర్ అయిన పెన్షనర్లకు డి ఎ మరియు బెనిఫిట్స్ వర్తించకుండా చట్టం చేసింది.ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అఖిలభారత రాష్ట్ర పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మరియు మండల తహసీల్దార్ కార్యాలయాలయం ముందు నిరసన తెలియజేస్తూ వారి ద్వారాభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కిమహా విజ్ఞాపన పత్రం సమర్పించేమన వైరా మండల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పక్షాన వైరా తహసిల్దార్ కి మహా విజ్ఞాపన పత్రం అందించారు వైరా మండలశాఖఅధ్యక్షులు పి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించారు టీవి.కృష్ణయ్యసూరి కే.జగన్నాథరావు, యం, వాసుదాసు,




షేక్.వలిజాన్ .యన్,పెంటయ్య. జీ.సుబ్బయ్య.సిహెచ్యస్. వి.ప్రసాద్. కొంగరనాగేశ్వరరావు, జీవి.కృష్ణారావు .అరుణ.శారద.పిచ్చిరెడ్డి. భోగేశ్వరరావు.పురుషోత్తంకృష్ణంరాజు.సిహెచ్,కృష్ణారావు,షేక్.బాజీ,రామకృష్ణ,షేక్.పాషా,తదితరులుపాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి....



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-హాట్ స్పాట్ లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు**
**-ప్రతి రోజూ పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**
**-సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశుధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు. గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు.సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ హాస్టల్స్, కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై గేదె మృతి.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
విద్యుత్ షాక్ కి గురై పాడి గేదె మృతి చెందింది. పెనుబల్లి మండలం తు మ్మల పల్లి గ్రామానికి చెందిన బండి ప్రసాద్ కి చెందిన గేదె మేత కోసం మని వియం బంజర్ ఎన్ఎస్పి కాలువ సమీమంలో సోమవారం ఉదయం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత మేస్తుండగా ఎర్త్ వైరు తగిలి మృతి చెందినట్లు గేదె యజమాని తెలిపాడు. ఇటీవల కాలంలో రూ.80 వేలు పెట్టి కొనుగోలు చేసినట్లు, ఇంతలోనే విద్యుత్ షాక్ గురై గేదె మృతి చెండంతో నష్ట పోయమని యజమాని ఆవేదన వ్యక్తం చేసాడు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**ఖమ్మం సూర్యా క్రైమ్ న్యూస్**
అంతర్జాతీయ మాదక ద్రవ్యం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిజోనెన్స్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ ..మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని ట్రాఫిక్ ఏసీపీ అన్నారు. కాలేజ్ లో





మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదకద్రవ్యాల వాడకంతో నాడీ వ్యవస్థ దెబ్బతింటుందని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడుతారని అన్నారు.




ఎవరైనా మత్తుపదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీస్టేషన్లో సమాచారం అందించాలన్నారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు, ఎస్సై రవి,సాగర్ పాల్గొన్నారు.

# గిరిజన గ్రామానికి పల్లె వెలుగు

**-బస్సు సౌకర్యాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే**

**-ప్రజలతో బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే జారే**

**-హర్షం వ్యక్తం చేసిన కావడిగుండ్ల ప్రాంత ప్రజలు**





**అశ్వారావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) -**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అశ్వారావుపేట మండల పరిధిలో అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. ఎన్నికల ముందు ఆయా రాజకీయ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంలో బస్సు సౌకర్యం లేని అనేక గ్రామాల ప్రజలు పార్టీ నేతలకు బస్సు సౌకర్యం కల్పించాలని మొరపెట్టేవారు. అయినా ఫలితం ఉండేది కాదు పల్లె వెలుగు బస్సులు చూడని గ్రామాలు ఎన్నో ఎన్నెన్నో. ఇక ఎన్నో సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న కావడిగుండ్ల ప్రాంత ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషితో సత్తుపల్లి డిపో నుండి కావడిగుండ్లకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ప్రారంభిం చారు.గత ప్రభుత్వం బస్సు సౌకర్యాన్ని నిలిపివేసింది. అప్పటినుండి కావడిగుండ్ల ప్రాంత ప్రజలు అనేకసార్లు ఆందోళన నిర్వహించిన సంగతి, అప్పటి ఎమ్మెల్యేకు, ఆర్టీసీ అధికారులకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి ఎమ్మెల్యేకు, అధికారులకు కూడా మొరపెట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అనేక మార్లు కావడిగుండ్ల ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా పట్టుదలతో ప్రభుత్వంతో మాట్లాడి, ప్రత్యేక చొరవ చూపించి సత్తుపల్లి నుండి కావడిగుండ్ల ప్రాంతానికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి ఈ రోజు లాంఛనంగా ప్రారంభించారు. అదే బస్సులో కావడిగుండ్ల గ్రామానికి ప్రజలతో పాటు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుమారు యాభై కిలోమీటర్లు ప్రయాణించారు. గ్రామ గ్రామానికి ప్రజలతో మమేకమవుతూ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో అశ్వారావుపేట నుండి ఊట్లపల్లి, వేదాంతపురం, వాగొడ్డుగూడెం, రామన్నగూడెం, రాచన్నగూడెం, పూచికపాడు, కన్నాయిగూడెం, మీదుగా కావడిగుండ్ల ప్రాంతానికి వెళ్లేందుకు మార్గం సుగమం కావడమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సౌకర్యాలు కూడా ఈ ప్రాంత మహిళలు ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ నన్ను ఎంతో అభిమానంతో ఓట్లు వేసి గెలిపించిన కావడిగుండ్ల ప్రాంత ప్రజలకు ఎన్నికల ముందే బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చానని, ఆ హామీలో భాగంగానే అసెంబ్లీలో సైతం కావడిగుండ్లకు బస్సు సౌకర్యం గురించి మాట్లాడాలని, దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, కావడిగుండ్ల గ్రామ ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ ప్రాంత మహిళలందరూ కూడా కావడిగుండ్ల నుండి హైదరాబాద్ వరకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఇంత చక్కటి అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, నార్లపాటి రాములు, ముళ్ళగిరి కృష్ణ, కేదార్నాథ్, అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ యాయాతి రాజు, కావడిగుండ్ల స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**- మొక్కలు నాటిన బీజేపీ నేతలు...,-ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపినేత రాష్ట్ర నాయకులు కుంజ ధర్మ రావు**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, జాతీయతకు జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్)ను పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలోఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ నేపథ్యంలో పూల మొక్కలు నాటారు. సోమవారం జరిగిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలకు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖర్జీ ఏక్ దేశ్ మే దో విధాన, దో ప్రధాన్, దో నిర్మాణ్' అనే వ్యవస్థను వ్యతిరేకిస్తూ కాశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం తర తరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. బీజేపీ కార్యకర్తలు ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ దేశభక్తిని జీవనవిధానంగా మలుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, భద్రాచలం సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పిసి కేశవ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, గిరిజన మోర్చా మండల కార్యదర్శులు కణితి నవీన్, వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**

ఇల్లందు పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ సోమవారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె అక్కడి అధికారులతో మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనసుతో ఏజెన్సీ ప్రాంతమైన ఇల్లందులో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేశారని ఆమె అన్నారు. ఈ వంద పడకల ఆసుపత్రి మంజూరై 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఇంకా పనులు పూర్తిస్థాయిలో మొదలు పెట్టకుండా.. నత్తనడకన కొనసాగించడం ఆక్షేపనీయమని అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఏజెన్సీ ప్రాంతం అయిన ఇల్లందులో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వంద పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను తీర్చవలసిందిగా డిమాండ్ చేశారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



**వేంసూర్ సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం మైన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎస్సై కవిత మొక్కలు నాటారు ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి మొక్కలు జీవకోటి మనుగడకు చెట్లు వృక్షంగా మారి మానవాళిని కాపాడుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై కవిత తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి నరసింహారావు కానిస్టేబుల్ లు లక్ష్మణ్ రామారావు శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: పోలీస్ కమిషనర్

**-యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించు కొని నగరంలోని రిక్కబజార్ విద్యార్థులకు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్యతిదిగా పాల్గోని స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సరదా కోసం మొదలైన అలవాటు.. మత్తులోకి నెడుతోందని, గతంలో సిగరెట్, మద్యంతో సరిపెట్టుకునే యువత.. ఇప్పుడు నిషా కోసం గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని అన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం నషాముక్త్ భారత్ అభియాన్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నేటి యువత బానిసలై తమ ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల బానిసలై వి ముక్తిపొందిన వారితో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను గురించి తెలియజేసినట్లైతే , యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించవచ్చన్నారు.యువత మాదకద్రవ్యాల వైపు మళ్లించకుండా ప్రకృతి వైపు మళ్ళిస్తే నాటిన ప్రతి మొక్క మన భవిష్యత్తుకు బాటాలు వెస్తాయని గుర్తుచేశారు.ఎవరైనా చెడు వ్యసనాలకి మారినట్లయితే తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరో (%ఌ+ూచీదీ%) టోల్ ఫ్రీ నెంబర్ 1908, డయల్ 100 కానీ మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో, ఖమ్మం %ూఎజూ% ఏసిపి రమణమూర్తి, టూ టౌన్ %జఆ% బాలకృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విశాంత మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ గారు పాఠశాల ఉపాధ్యాయులు కట్టా శేఖర్ రావు సుజాత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీ లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు ఆదేశాలతో సోమవారం గుండాల మండల కేంద్రంలోని



గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ లో నెలకొన్న వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం వలన పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ సమయంలో అనేక నిధులు గ్రామపంచాయతీలో కేటాయించి ఎటువంటి పారిశుద్ధ్య సమస్య లేకుండా చూసామన్నారు. గడిచిన 18 నెలల నుండి సమస్యల వలయంలో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుకోల్లూరి రాము, గడ్డం రమేష్, గడ్డం వీరన్న, పొంబోయిన సుధాకర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండలం లోని విద్యానగర్ పంచాయతీ పరిధిలోగల బైపాస్ రోడ్డులో మాజీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో సోమవారం శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ అధ్యక్షతన ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు 1 మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రటరీ సతీష్,, సీనియర్



బిజెపి నాయకులు పేరబోయిన నరసింహారావు, సీనియర్ నాయకులు కుమారస్వామి, భూపతి రమేష్,మద్దాల శ్రీను, శంకర్,శ్రీను, రవి, మురళి. తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

### మొక్కలు నాటిన పోలీస్ సిబ్బంది.






**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల,జూనియర్ కాలేజ్ (బాలురు)లో విద్యార్థులకు మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన సదస్సును నిర్వహించారు. అదేవిధంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఇందులో పాల్వంచ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే .సతీష్, పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సురేష్, కాలేజ్ ప్రిన్సిపల్ అన్వేష్, అదేవిధంగా పాఠశాల, కళాశాల, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### బిఆర్ఎస్ 4 ఇంక్లైన్ ఇన్చార్జి బానోత్ రాము నాయక్

### 4 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సెక్యూరిటీకి వినతి పత్రం అందజేత

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో చుంచుపల్లి మండలం 4 ఇంక్లైన్ బిఆర్ఎస్ ఇంచార్జ్ బానోత్ రాము నాయక్ ఆధ్వర్యంలో4 ఇంక్లైన్ పంచాయతీ కార్యదర్శి నర్మదకు సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం రాము మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలని, సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలని పేర్కొన్నారు. అలాగె మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని,వీదిలైట్లు వెంటనే వేయించాలని,ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలని డిమాండ్ చేశారు.



దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని,పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక పాలనను గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైం పాస్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఆయన ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో నున్నవత్ వస్య, నున్నవత్ తార, నున్నావత్ వెంకటేష్, భుక్య ధనరాజ బానోత్ నందు, బానోత్ పండు, సురేష్, రామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలి



### మండల బిఆర్ఎస్ నాయకులు

### ఎన్ కె నగర్ గ్రామపంచాయతీలో వినతి పత్రం అందజేత

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి వెంకటేశ్వరరావు సూచనలతో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ కె నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు .అనంతరం వినతి పత్రం ఇచ్చారు. అనంతరం బి బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అర్హులైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చెల్లించాలని, మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. రాత్రివేళల లో వెలగని వీధి దీపాలు వెంటనే వేయించాలని,ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలని, అంటువ్యాధు ప్రబలకుండాదోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలనను గాలికి వదిలి అబద్దాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైం పాస్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, పోతోజు గంగాధర్, శ్రీకాంత్ నాయక్, వికాస్, సాయి, పవన్. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### అడిషనల్ ఎస్పీ జి నరేందర్

**గుండాల, సూర్య (మేజర్న్యూస్)** – జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలని అడిషనల్ ఎస్పి జి. నరేందర్ అన్నారు. సోమవారం గుండాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు, మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను



చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఆర్టివో ఆఫీస్ అధికారుల సహకారం తో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో గుండాల మండలంలోని 100 మంది యువకులకు డ్రైవింగ్ లైసెన్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో,ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, మెడికల్ క్యాంపు లు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కొంతమంది ఏజెన్సీ ప్రాంత యువత మద్యానికి బానిసలై వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కనీసం డ్రైవింగ్ లైసెన్సులు కూడా లేకుండా పోలీసుల వాహన తలిఖీలలో పట్టుబడుతున్నారన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్‌లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని యువతను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్టివో ఆఫీస్ అధికారుల సహకారం తో డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించడంలో కృషిచేసిన గుండాల సీఐ రవీందర్ ను, కాని స్టేబుల్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డి.యస్.పి. యన్. చంద్రభాను, గుండాల సీఐ లోడిగ రవీందర్, గుండాల యస్. ఐ. సైదా రవూఫ్, గుండాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి..



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) :** జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాల నర్సారెడ్డి పిలుపునిచ్చారు. సిఐటియు పట్టణ కమిటీ గ్రామదీపికల తో కలిసి బాల నర్సారెడ్డి ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయంలో ఏపిఎం జగదీష్ కు సమ్మె వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎంబీ నర్సారెడ్డి, మాట్లాడుతూ, బిజెపి అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలంలో కార్మికులపై నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తూ, వారికున్న మౌలిక హక్కులను కాలరాస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను, అవలంబిస్తున్నదని, బ్రిటీష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, కార్మిక నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల బతుకులతో ఆడుకుంటుంది కేంద్ర ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి,నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తూ, వారికి ఏ విధమైన కార్మిక హక్కులు లేకుండా చేస్తున్న ఈ బీజేపీ ప్రభుత్వాన్ని కి బుద్ధి చెప్పాలని, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి, జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు తరలి వెళ్లి తమ హక్కుల సాధనకై పోరాటం చేయాలని కోరారు. అన్ని సంఘాల కార్మికులు భాగస్వామ్యులు కావాలని లేనియెడల ఈ బీజేపీ మోడీ ప్రభుత్వం మరిన్ని కఠిన చట్టాలు తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నదని ,దానిని వ్యతిరేకిస్తూ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరినారు, ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు వైవి రామారావు , రాంబాబు, గ్రామ దీపికల సంఘం జిల్లా నాయకులు ,చంద్ర లీల, స్థానిక గ్రామ దీపికల సంఘం నాయకులు, సీతారత్నం, రమాదేవి ,కామేశ్వరి, శ్యామల, సల్మా, అనేకమంది గ్రామదీపికలు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల, కార్మికుల పరిరక్షణ కోసం బృహత్తర ఉద్యమాలు





### బిఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, ట్రాన్స్‌కో, జెన్‌కో, సింగరేణికి రూ.37 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని బిఎంఎస్ డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం యాదగిరి సత్తయ్య అధ్యక్షతన కొత్తగూడెంలోని వివేకానంద స్కూల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఎంఎస్ జాతీయ నాయకుడు కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బొగ్గు గనుల, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరంగా, నిస్వార్థంగా పోరాడేది కేవలం బిఎంఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బిఎంఎస్ పనిచేస్తుందన్నారు. బొగ్గు పరిశ్రమలు కాంట్రాక్టు వ్యవస్థ చేతుల్లో బందీ అవుతోంది. ఉత్పత్తి పెరుగుతున్నా, పర్మనెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గిపోతుంది. దేశవ్యాప్తంగా 80% బొగ్గు ఉత్పత్తి కాంట్రాక్టీకరణ మరియు కాంట్రాక్టు కార్మికులచే జరుగుతోంది. వారి హక్కులు పట్టించుకోవడం లేదు. సింగరేణిలో కాంట్రాక్టుల ద్వారా సుమారు 90% బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇదే విధంగా కొనసాగితే వచ్చే 10 సంవత్సరాల్లో పర్మనెంట్ కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూలై 24 నుండి సెప్టెంబర్ 15 వరకు నాలుగు విడతలుగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు:ఉద్యమాల షెడ్యూల్ వివరిస్తూ 1వ విడతగా 24 జూలై నుండి 31 పిట్ మీటింగ్‌లు, గేట్ మీటింగ్‌ల ద్వారా కార్మికులను చైతన్య పరచాలన్నారు. 2వ విడతగా ఆగస్టు 5 నుండి 14 జన సంపర్క అభియాన్‌బీ ప్రజలు, ప్రజాప్రతి నిధులకు మెమొరాండం అందజేయాలన్నారు. 3వ విడతగా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు జిఎం కార్యాలయాల వద్ద కార్మిక వాడల్లో ప్రజా సమావేశాలు నిర్వహించాలన్నారు. 4వ విడతలో 2025 సెప్టెంబర్ 15న జిఎం కార్యాలయాల ముందు మహాధర్నా, గౌరవ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులకు యాజమాన్యం ద్వారా మెమొరాండం అందజేయాలన్నారు. సీఎంపీఎఫ్ లో జరిగిన కుంభకోణాల విషయాన్ని వెలికితీసి హైకోర్టులో కేసులు వేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామని, దీర్ఘకాలికంగా పరిశ్రమను నిలబెట్టేందుకు బిఎంఎస్ కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ ట్రాన్స్‌కో, జెన్‌కో వంటి సంస్థలు సింగరేణికి రూ. 37,వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా రాజకీయ జోక్యంతో తప్పించుకుంటున్నాయి. ఇవి త్వరగా చెల్లించకపోతే, సంస్థ ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం టి.ఎస్. పవన్ కుమార్ ని స్టాండర్డైజేషన్ కమిటీలో ప్రత్యామ్నాయ సభ్యుడిగా నియమించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎబికెఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ , పులి రాజా రెడ్డి, రమాకాంత్ కార్యవర్గ సభ్యులు, ఎబికెఎంఎస్, వై. సారంగపాణి ప్రధాన కార్యదర్శి, ఎస్.సీ.ఎం.కె.ఎస్ అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్.సీ.ఎం.కె.ఎస్, టి.ఎస్. పవన్ కుమార్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాదాసి రవీందర్, రామ్ సింగ్, వేణుగోపాల్, హరిన్ యూనియన్ ప్రతినిధులు, సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలకు చెందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు జేష్ట నాయకులు చింతల సూర్యనారాయణ, టీవీ సూరి, లట్టి జగన్మోహన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు మెరుగుపరచాలి

### మాజీ ఎంపీటీసీ కూసన వీర భద్రం

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో టిబిజికెఎస్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, బాబుక్యాంప్ మాజీ ఎంపీటీసీ కూసన వీర భద్రం ఆధ్వర్యంలో బాబుక్యాంప్ పంచాయతీ కార్యదర్శి సురేష్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం కూసన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలన్నారు. సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు, మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్



పౌడర్ చల్లించాలన్నారు. వీధిలైట్లు వెంటనే వేయించాలని, ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలన్నారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో 14 వ వార్డు మెంబర్ ఎలదండి సదా మోహన్, పెయింటర్ రవి,దీపక్ , బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకుల నివాళి

### ముఖర్జీ సేవలను స్మరించిన మండల అధ్యక్షుడు భూక్యా రమేష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** భారతీయ జనసంఘ్ వ్యవస్థకులు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ని మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు భూక్యా రమేష్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రమేష్ మాట్లాడుతూ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. బెంగాల్ లో హిందువులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించి వారి పక్షాన నిలిచి పోరాడరని పేర్కొన్నారు.పాక్ ఆక్రమిత కశ్మీర్ ను భారతదేశంలో కలపాని,ఆర్టికల్ 370 ఆయన చేసిన పోరాటాన్ని రమేష్ గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామారావు, యువ మోర్చా అధ్యక్షుడు గూగులోత్ రాంబాబు, సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వినతి





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామ పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలని కార్యాలయం ముందు టేకులపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల. వరప్రసాద్ , ప్రధాన కార్యదర్శి బోడ. బాలు నాయక్ లు సోమవారం ధర్నా నిర్వహించి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేసారు. అనంతరం మాట్లాడారు. ప్రతి గ్రామపంచాతీ లో పారిశుధ్య పనులు చేపట్టాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస్ నరేందర్ , బుర్రి వెంకటేష్ ,బండి రాంబాబు, లాకావత్ వంశీ, దొడ్ల శంకర్, ఎల్ హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ బాలాజీ నాయక్, నరేష్ ,బుర్రి జగదీష్, చలమల్ల నరేందర్ ,కక్కర్ల సురేష్, ఉప్పల శ్రీనివాస్, సందీప్ పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

### ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జూలూరుపాడు మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంగళవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో దగ్గుల కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ సాయంత్రం 3గంటలకు జూలూరుపాడు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జూలూరుపాడు మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మండల స్థాయి అధికారులు హాజరై విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సెర్ప్ కార్యాలయాన్ని సందర్శన జిల్లా శ్రీనిధి ఆర్ఎం శ్రీనివాస్




### మండల వ్యాప్తంగా రూ 1.26 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపిన ఆర్ఎం

### పెండింగ్ బకాయిలు రికవరీ చెయ్యాలని సిబ్బందికి ఆదేశం

**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)** - మండల కేంద్రంలోని సర్ప్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా శ్రీనిధి ఆర్ ఎం శ్రీనివాస్ సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా శ్రీనిధి రుణాలను 45 కోట్ల రూపాయలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఇప్పటివరకు 4 కోట్ల రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఇచ్చామని తెలిపారు.జూలూరుపాడు మండల వ్యాప్తంగా ఒకటి పాయింట్ రూ 26 కోట్ల స్వయం సహాయక సంఘాలకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,నేటి వరకు 12 లక్షలు ఇచ్చామని తెలిపారు.శ్రీనిధి రుణాలు జిల్లా వ్యాప్తంగా రూ 50 కోట్ల బకాయిలు ఉన్నాయని, పెండింగ్ బకాయిల రికవరీలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. జూలూరుపాడు మండల పరిధిలోని గ్రామాల్లో సెర్ప్ సిబ్బంది మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించి రుణాలు రికవరీ చేసే విధంగా కృషి చేయాలని ఆర్ఎం శ్రీనివాస్ సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనిధి అసిస్టెంట్ సంపత్, జూలూరుపాడు మండల సెర్ప్ సీసీలు బండ్ల మధుసూదన్, ధరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ వివరాలు వెంటనే తెలపాలి

### సీఎంపిఎఫ్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)** - సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న,అప్డేట్ అయినా సీఎంపిఎఫ్ ఖాతా వివరాలను,నగదు వివరాలను తక్షణమే తెలపాలని,ఆన్లైన్ చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నాడు కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ శ్రీమతి ఎం కనకమ్మ గారికి నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తక్షణమే 2022 - 23 సంవత్సరాలకు సంబంధించిన అప్డేట్ అయినా వివరాలను అన్ని విభాగాల హెచ్ ఓడి లకు మెయిల్ ద్వారా పంపిస్తామని, 2023 -24 లవి ఇవ్వడానికి కొంత సమయం పడుతుందని తెలిపారు.2024 - 25 సంవత్సరాలకు సంబంధించినవి ఆన్లైన్ ద్వారా సి కేర్ యాప్ ద్వారా చూసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న సివిల్ విభాగం,ఫారెస్ట్, ప్రైవేట్ సెక్యూరిటీ,ఎక్స్ ప్లూరేషన్,ప్రైవేట్ డ్రైవర్స్ వీరందరికీ ఎప్పటికప్పుడు సకాలంలో వివరాలు పాసుబుక్కుల ద్వారా తెలుపకపోవడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా సింగరేణి అధికారులు మరియు సీఎం పిఎఫ్ అధికారులు జాప్యం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జె మధు కుమార్,కే నరసింహ,వినోద, అప్పారావు, బాలాజీ, ఏసు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ ప్రాజెక్ట్స్, ప్లానింగ్ అధికారి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**- సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సోమవారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయమునకు రావడం జరిగింది వారిని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, వివిధ విభాగాల అధిపతులు వారిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం వారు నూతనంగా అనుమతులు వచ్చిన వీకేఓసి ఉపరితల గని సర్వే మ్యాపులను సంబంధిత జీకేఓసి ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీ రమేష్ తనిఖీ చేశారు. అనంతరం రైల్వే సైడింగ్ పనులను సమీక్షించారు. అనంతరం వారు వికేఓసి సి.హెచ్.పి కొరకు స్థల పరిశీలన, పనులను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కలిసి సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచేలా చూడాలని జీఎంతో పాటు సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం ఎం.షాలేం రాజు, జీఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, జికేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి తౌరియా, ఏరియా సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి





### బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

### 31 గ్రామ పంచాయితీలలో వినతిపత్రాలు అందజేత

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)** - బిఆరెస్ పార్టీ పిలుపు మేరకు,జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచన మేరకు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో 31 గ్రామ పంచాయతీలలో గ్రామ పార్టీ శ్రేణులందరూ వారి వారి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యాలయ ముందు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదలతో నిరసన తెలియజేసి, పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వర్షాకాలం రాగానే పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు, మోస పూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం టైం పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటి నాటి నుండి నేటి వరకు గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాగా ఉన్నదని, కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాధుడు కూడా కరువైనాడన్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచినీటి బావులలో ఇప్పటివరకు కనీసం బ్లీచింగ్ కూడా చల్ల లేదని, ప్రజలు కలుషితమైన నీటిని తాగడం వలన అనారోగ్య కారణాల వల్ల పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాత్రిపూట వీధిలైట్లు కూడా వెలగకపోవడంతో పురుగు పుట్ర, పాము,తేలు కుట్టి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందన్నారు. రోడ్లన్నీ చెత్తాచెదారులతో నిండి కంపు కొడుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ వర్కర్లకు సరైన జీతాలు ఇవ్వకపోవడం వలన వాళ్ళు కూడా ఆర్థికంగా ఇబ్బందులు ఎదురు కుంటున్నారని అన్నారు, తక్షణమే నిలిచిపోయిన పంచాయతీ నిధులను విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాల్లో మండలంలోని 31 గ్రామ పంచాయతీ కార్యాలయల వద్ద నిరసన కార్యక్రమాలలో మండల కార్యదర్శి దొడ్డా రమేష్,నియోజకవర్గ నాయకులు సోయం విరభద్రం,వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, జిల్లా నాయకురాలు తూత నాగమణి,మాజీ సర్పంచ్ బెల్లం నాగమణి, సంకి వెంకట రమణ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీను, మండల యూత్ అధ్యక్షులు సత్య, నాయకులు జలగం వాసు, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి వీరయ్య, తుమ్మల లక్ష్మనరావు, యలమంచి చంద్రశేఖర్, రెడ్డిమాళ్ళ నాగయ్య, చక్రదరావు,అబ్దుల్ జిన్న, పాకనాటి శ్రీను,మాజీ సర్పంచ్లు రూప్ సింగ్,సున్నం రాము, ఊకే వెంకటేశ్వరావు,సోయం రాజబాబు,బుడే,గోపి,గాజుబోయిన శ్రీనివాసరావు,లాలు,కోర్స వెంకటేశ్వరావు, ముత్తెశ్వరావు,వల్లెపు నాగేశ్వరావు,సాంబయ్య, కుకలకుంట రవి,ధర్మ,దొడ్డా శ్రీనివాసరావు,బాల శ్రీనివాసరావు, శంకర్, చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, బద్దరావు,బాను, పాస్యం ప్రసాద్, సోడెం గంగరాజు, సున్నం నరేందర్, తోలేం మల్లేశ్వరావు, కాకా నాగమణి, మహేష్, మల్లేష్, లోకేష్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాచారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

### అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - మండల పరిధిలోని నాచారం గ్రామంలో నేడు దమ్మపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా కంటి ఆసుపత్రి సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించబడతాయని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంటి శిబిరం ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొంటారని తెలిపారు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించబోయే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు ఎల్లిన రాఘవరావు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ,పర్యవేక్షణలో నిర్వహించబడతాయని అన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 24 జూన్ 2025

## జీళ్ళ చెరువులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన....

కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్...



కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వమని పేదలకు న్యాయం చేయడ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కూసుమంచి మండల మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు జీళ్ళచెరువు కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల పవన్ రెడ్డి, కత్తి వెంకటేశ్వర్లు, గ్రామస్తులు వెంకట నరసయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ కోసం స్థానికంగా అందుబాటులో ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు ....

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం (సూర్య బ్యూరో):



రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని జిల్లాలో వరద విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ముందస్తుగా స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో గత ఏడాది వచ్చిన భారీ వరదల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలను సమాయత్తం చేశామని, వీరికి అవసరమైన అన్ని రకాల సామాగ్రి అందుబాటులో పెట్టుకున్నామని, రానున్న రోజులలో ఎటువంటి పరిస్థితులు వచ్చిన, ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూసుమంచి తాసిల్దార్ కు బిజెపి వినతి...



కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్..

మండలంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణపై బిజెపి మండల నాయకులు సోమవారం ప్రజావాణిలో తాసిల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలో అంగన్వాడీ కేంద్రాలు నిర్వహణ సరిగ్గా లేదని చిన్నపిల్లలు బాలింత మహిళలు గర్భిణీ స్త్రీలు పట్ల శాపంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండ దామోదర్ రెడ్డి మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, అదేపు మధు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## చిలకబత్తిని వీరబాబుకు కవి సామ్రాట్ అవార్డు

### -నన్ను ప్రోత్సహిస్తూ నడిపిస్తున్న గ్రామ ప్రజలకు పెద్దలకు రుణపడి ఉంటా

### -కవి సామ్రాట్ అవార్డు గ్రహీత చిలకబత్తిని



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధి లోని అనాసాగారం గ్రామానికి చెందిన కవి చిలకబత్తిని వీరబాబు కు కవి సామ్రాట్ అవార్డు ను అందించారు. సోమవారం హైద్రాబాద్లో విశ్వ ఆర్ట్స్,మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం లో తన కవిత ప్రతిభ గుర్తించి కవి సామ్రాట్ ను అందించారు. అసోసియేషన్ వారు ఘనంగా సన్మానించారు. గతంలో కవి శిరోమణి, గురు బ్రహ్మ విశిష్ట పురస్కారం ను అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో కవి వీరబాబు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మారుమూల లో పుట్టిన తనకు కవిగా గుర్తింపు తీసుకొచ్చేందుకు సహకరిస్తున్న గ్రామస్తులకు, పెద్దలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలను ఇతి వృత్తంగా తీసుకుని కవి సమ్మేళనం నిర్వహించాలని ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. వీరబాబు ను వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు జెర్రిపోతుల సత్యనారాయణ,తెల్లగొర్ల లింగస్వామి,కాసాని నాగేశ్వరరావు,బచ్చలకూరి నాగరాజు,కడియాల నరేష్ తదితరులు సన్మానించారు.

## జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ జూన్ 22





ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నషా ముక్త్ అభియాన్ఎన్ యంబిఎ సంస్థ ద్వారా యాంటి డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా ఖమ్మం సంబానినగర్ 17వ డివిజన్ నందు అంగన్వాడి స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది విద్యార్థులకు అవగానే కల్పించారు డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలు పెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. పలు అంగన్వాడి కేంద్రాల్లో 40 మంది అంగన్వాడి టీచర్లకు డ్రగ్ అవేర్నెస్ గురించి వాటి వల్ల జరిగే దుష్పరిణామాల గురించి డ్రగ్స్ నుంచి ఎలా విముక్తి చెందాలి డి అడిక్షన్ సెంటర్ గురించి రిహాబిలేషన్ సెంటర్స్ వివరించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో యువత తోటి యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ చేపించిఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్వీ సమరన్ నషముక్త అభ్యాన్ కోఆర్డినేటర్స్ సునీత సుప్రియ అండ్ మానస గారు అదే విధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కోటేశ్వరమ్మ మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## డీ పీ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 23 :

మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన మాజీ గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగప్రసాద్ దంపతులు కుమారుడు తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ప్రముఖ డీ పీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) ట్రస్ట్ దేవరపల్లి పట్టాభిరామ్ సహాయ సహకారంతో గత 30 రోజులుగా స్థానిక కల్లూరు లో వేసవి డ్యాన్స్ క్యాంప్ నిర్వహించడం జరిగింది పట్టాభిరామ్ ఆర్థిక సహకారంతో మధిర రోడ్డులో గల ప్రముఖ డి యన్ పీ ఫంక్షన్ హాల్ లో సోమవారం ముగింపు వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో భాగంగా నృత్య శిక్షణ తీసుకున్నటువంటి చిన్నారులు చేసినటువంటి నృత్యం పలువురిని ఆకట్టుకున్నాయి అందులో భాగంగా దేవరపల్లి నాగ ప్రసాద్ అరుణ దంపతుల చేతుల మీదుగా వారికి బహుమతులు సర్టిఫికెట్ ల ను డాన్సర్లకు అందజేశారు అనంతరం డాన్సర్లు దేవరపల్లి నాగప్రసాద్ అరుణ దంపతులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో కోటికలపూడి కిషోర్ నలజాల హరీష్ ఏపూరి హరీష్ ఇర్ఫాన్ తెలంగాణ డ్యాన్సర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు సంగెపు గోపిఆర్ కె మాస్టర్ సాయి మాధవ్ చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.









# ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**-ఫోర్జరీ సంతకంతో 3.11 ఎకరాల భూమిని కాజేసిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి.**


బాధితులు


కేసు మోపబడిన వ్యక్తి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోనిజక్కేపల్లి గ్రామంలోని 3.11 ఎకరాల భూమిని ఫోర్జరీ సంతకంతో కాజయాలని చూసిన ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి పై కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన మిడకంటి దమయంతికి 50 సంవత్సరాల క్రితం ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకండి అబ్బిరెడ్డితో వివాహమైంది.

వివాహ సమయంలో దమయంతికి తన తల్లిదండ్రులు పసుపు కుంకుమ కింద కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ . 718/ ఆ1 ,946,950/అ, 950/ఈ లలో 3.11 ఎకరాల భూమిని ఇచ్చినారు. దమయంతి దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఆమె మరిది మిడకంటి ప్రతాపరెడ్డి రెండవ కుమారుడైన గొల్లగూడెం గ్రామానికి చెందిన మిడకంటి రాజశేఖర్ రెడ్డి అట్టి భూమిని కాజేయాలని దుర్బుద్ధితో అట్టి భూమిని 2022లోనే కొనుగోలు చేసినట్లు నకిలీ దస్తావేజులు తయారు చేయించినాడు. ఆ దస్తావేజులలో చూపబడిన లావాదేవీలతో నాకు ఎటువంటి సంబంధం లేదని, నా సంతకాన్ని ఫోర్జరీ చేసి నా భూమిని కాజేయాలని కుట్రతో మిడకంటి రాజశేఖర్ రెడ్డి కుట్రపూరితంగా నకిలీ దస్తావేజు తయారు చేయించాడని దమయంతి కూసుమంచి పోలీసులకు రాజశేఖర్ రెడ్డి పై ఫిర్యాదు చేసింది. ఇట్టి ఫిర్యాదుతో రాజశేఖర్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 26వ వ్యవసాయ కార్మిక మహాసభ జయప్రదం చేయండి...తాటి వెంకటేశ్వర్లు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**




వచ్చే నెల 4న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా 26వ మహాసభలు జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని దొండపాటి భవనం వద్ద పిట్టల రాంబాబు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా తాటి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం అధికార%శ% లో వచ్చిన నాటి నుండి వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వుండాలని కార్మిక చట్టాలను రద్దు చేస్తూ మోడీ తమ ప్రయోజనాలే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు.వ్యవసాయ కార్మికులు తమ హక్కులను కాపాడుకునేందుకు తమ సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు వ్యవసాయ కార్మికులు చైతన్యం తోని ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుడే మన హక్కులు సాధించుకోవచ్చన్నారు.ఎంతో మంది మహానుభావుల పోరాటాలతోని వెట్టి చాకిరి విముక్తి,ఉపాధి హామీ పథకం సాధించుకున్న ఘనత వ్యవసాయ కార్మిక సంఘం పోరాటమేననారు.జులై 4న జరగబోవు మహాసభ ల లో వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన వుంటుందని,కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టే సమరశీల పోరాటాలకు వ్యవసాయ కార్మికులను సమాయత్వం చేయనున్నట్లు తెలిపారు.ఈ మహా సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రద చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్,జిల్లా నాయకులు పివి రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కంప సాటి వెంకన్న,పిట్టల రాంబాబు రైతు సంఘం జిల్లా నాయకులు తండు సోమయ్య ఆహ్వాన సంగం అధ్యక్షులు తోటపల్లి సీతారాములు ఆహార సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్ణ రమేష్ చింతల మల్లయ్య బందారు వెంకన్న,వెంకటేశ్వర్లు నాయుడు వెంకన్న కాలకట్ల ప్రసాద్, రాములు,తప్పెతి నాగేశ్వరరావు,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథకం అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్):**



రైతు భరోసా పథకం అమలు పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు .రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతు మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసిందనీ ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి మంత్రులు శాసనసభ సభ్యులకు ,శాసనమండలి సభ్యులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖమ్మం జిల్లా రైతుల పక్షాన ప్రత్యేకమైన అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జిల్లా రైతులు అందరూ కలిసి మండల కేంద్రాలలో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలియజేశారు

# విగ్రహా విష్కరణ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**-వైరా టిడిపి నాయకులు**



**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

వైరా మండలం ఖానాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 21- 06- 2025 న "విగ్రహం ఆవిష్కరణ" మహోత్సవానికి తరలివచ్చిన కార్యక్రమానికి దిగ్విజయం చేసిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతిరావు మరియు వైరా మండల అధ్యక్షులు టిఆర్ఎస్ మండల కార్యదర్శి గాలి రామకృష్ణ వైరా పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కట్ల రంగారావు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చింతల శ్రీనివాసరావు పట్టణ ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్ రావు బోదేపూడి మురళి,పాసంగలపాటి శ్యామ్ సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు

# భూక్యా వీరభద్రం ని పరామర్శించిన:తమ్మినేని వీరభద్రం



**వైరా సూర్య మేజర్ న్యూస్::-**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ని వైరాలో తన నివాసంలో పరామర్శించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకుడు కొంగర సుధాకర్ ఉన్నారు

# ప్రధాన రహదారి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

వైరా-మధిర ప్రధాన రహదారికి తక్షణమే చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రజావాణి ప్రత్యేక అధికారులను సోమవారం కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. వైరా మధిర ప్రధాన రహదారిపై బోనకల్ క్రాస్ రోడ్డు, రావిపల్లి స్టేజ్, బ్రాహ్మణపల్లి, కలకోటల వద్ద రోడ్డు అధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డుపై పెద్ద గుంతలు పడడంతో అత్యవసర సమయాల్లో అంబులెన్స్ లో రోగులను మధిర, ఖమ్మం ప్రాంతాలకు చేర్చడానికి ప్రయాసలు పడాల్సి వస్తుందన్నారు. రోడ్డు దెబ్బతిని గుంతలు పడ్డ ప్రదేశాలల్లో వర్షపు నీరు చేరి ప్రమాదంగా మారాయని అన్నారు. ఇప్పటికైనా ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క మల్లు దృష్టి సారించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమితి సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు, జి కృష్ణా రావ పాల్గొన్నారు

# శర వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

## –ఇల్లందు ఎమ్మెల్యే కొరంకనకయ్య.



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యఅన్నారు .మండలం లోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే…ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు .రైతుబంధు సకాలంలో వేసి రైతు కళ్ళలో ఆనందం చూస్తున్నామని అన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు.అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్. ఎంపీడీవో జి రవీందర్. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. పిఎసిఎస్ కొండాయిగూడెం అధ్యక్షులు దనేకుల హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాబు సింగ్. గబ్రు నాయక్ . బీసీ సెల్ అధ్యక్షులు చెల్లా మల్లయ్య. ఎస్సీ సెల్ నాయకులు కవిరాజ్. బొడ్డు లక్ష్మీనారాయణ. మాలోతు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి , ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్న దంతాల ప్రియాంక

## –ప్రియాంకాకు దక్కిన అరుదైన గౌరవం





**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 23 :**
మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన చెన్నూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ కుమార్తె చిరంజీవి దంతాల ప్రియాంక హైదరాబాద్ లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ కాలేజీ నుండి ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ గ్రూప్ లో మొదటి స్థానంలో 9.18 జి పి ఏ సాధించడం తో పాటు అన్ని అంశాలలో విశేష ప్రతిభ చూపడంతో అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు 2025 కు ఎంపిక కాబడి మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ హైదరాబాద్ లో జరిగిన గ్రాడ్యుయేషన్ సెర్మని 2025 లో మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు మల్లారెడ్డి కాలేజెస్ చైర్మన్ మల్లారెడ్డి చే ఈ అవార్డును తల్లిదండ్రుల తో కలిసి దంతాల సుధాకర్ దుర్గా భవాని దంపతులు ఇరువురు మల్లారెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో అందుకోవడం జరిగింది అవార్డు స్వీకరించిన దంతాల ప్రయాంకను చెన్నూరు గ్రామస్తులు అభినందించారుఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, ప్రిన్సిపల్ లెక్చరర్స్ డీన్స్ పాల్గొన్నారు.

# శ్రీరంగం.అనిల్‌కు నివాళులు అర్పించారు

## .ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ, పరిధిలోని జలగం నగర్ కి చెందిన శ్రీరంగం.అనిల్ (30), సోమవారం ఉదయం గుండెపోటు తో ఆసుపత్రికి వెళ్ళి మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం జలగం నగర్ నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నాగయ్య,సాయి,అబ్దుల్,అజీజ్ పాషా,రామారావు,మదారు, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ పాల్గొన్నారు.

# భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## – బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడుతాయన్నారు. పర్యావరణాన్ని సంరక్షించుకుంటే, పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. రాబోయే తరం పుట్టబోయే పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలన్నా, మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నా, మొక్కలను నాటి వాటిని బాధ్యతగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# సన్న వడ్లకు వెంటనే బోనస్ రూ. 500లు విడుదల చేయాలి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సన్న వడ్లకు వెంటనే రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ. 500 రూపాయలు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ప్రజాపాలనలో మండల తహశీల్దార్ మద్దెల రమాదేవికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యమంత్రి సన్న వడ్లకు రూ. 500 రూపాయలు ఇస్తామని ప్రకటించి, నెలల గడుస్తున్న ఆ రూ. 500 రూపాయలను రైతులకు నేటికీ ఇవ్వలేదని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ హామీని కూడా అమలు చేయాలన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రైతు భరోసా ఇవ్వాలని ఆ వినతి పత్రంలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని, లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ప్రత్యక్ష ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ నాయకులు కిలారు సురేష్ రైతు సంఘం నాయకులు పారుపల్లి పూర్ణచంద్రరావు, మందడపు రామారావు, గుగులోతు నరేష్, సాదం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మకు హాజరైన మండల బి ఆర్ ఎస్ యూత్ నాయకులు



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 23 :**
మండల పరిధి చంద్రుపట్ల గ్రామానికి చెందిన పొనుగు మాటి నరసమ్మ దశదిన కర్మకు మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతపాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పోట్రు కిరణ్ కాటేపల్లి రజనీకాంత్ మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్ కుమార్ ఖమ్మం పాటి రమేష్ మండలబి ఆర్ ఎస్ పార్టీ యూత్ ప్రచార కమిటీ అధ్యక్షులు ఏనుగులు అంజి పోట్రు కిరణ్ మిత్రులు నాగిరెడ్డి దుగ్గిరాల శ్రీనివాస్ మోరంపూడి బాలకృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థినికి జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం జిల్లా, వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెరుకూరి సాంబమూర్తి, లలిత దంపతుల కుమార్తె చెరుకూరి నివేదిత పచ్చిమబెంగాల్ లోని ఎన్ ఐ.టి.దుర్గాపూర్ లో ప్రస్తుతం బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది, ఫైనల్ ఇయర్ కాలేజి ఫీజు కొరకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జాంబవవారసులం గ్రూపు సభ్యులు అందరూ కలిసి సమకూర్చిన 53,500/– రూపాయలను ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఖమ్మం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ చేతులమీదుగా విద్యార్థిని నివేదిత కు అందించటం జరిగింది. ఈ సందర్భంగా నివేదిత కుటుంబ సభ్యులు జాంబవవారసులం గ్రూపు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు కిన్నెర వెంకటేశ్వర్లు, పేరెల్లి శ్రీను, బొజ్జ గంగన్న, గుండ్ల రవి, మరికంటి కన్నారావు, ఆరెంపుల అంబేద్కర్, పెనుగూరి కోటేశ్వరరావు, చేకూరి చైతన్య, పల్లెపోగు కృష్ణ, బొబ్బిలి భరత్ చంద్ర, నెమలి కిశోర్, శ్రీను, సుదర్శన్, పరిమళ రాము, మహేష్, తిరుమలరావు, కోటి, రామకృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ డా. శ్రీజ చేతుల మీదుగా ఎన్.ఎస్.పి.సి.- 2025 పోస్టర్ ఆవిష్కరణ

**-జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (NSPC) 2025 పోస్టర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కలెక్టరేట్ లో సోమవారం ఆవిష్కరించారు. నేషనల్ గ్రీన్ కోర్ ఈ పోస్టర్ రూపొందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాలని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు."HARIT - The Way of Lifeµ' అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.పి.సి. పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (PSG) నిర్వహిస్తోందని, ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉందన్నారు. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబ డతాయన్నారు.1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. EcoMitram App ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యమవుతుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదని అదనపు కలెక్టర్ అన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్.ఎస్.పి.సి. పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల భాగస్వామ్యం ఆశిస్తున్నామన్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందని, వివరాలకు: %https:// ecomitram .app/nspc% సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్, సిఎంఓ రాజశేఖర్, అకడమిక్ అధికారి రామకృష్ణ, జిసిడబ్ల్యుఓ తులసి, వివిధ మండలాల ఎంఇఓ లు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి ...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-పోలేపల్లి గ్రామంలో భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**
**-మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటి కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టా భూమి సేకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలని అన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టా భూముల రైతులతో పలుమార్లు చర్చలు జరిపి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమి పట్టాదారులకు అందించాల్సి ఉంటుందని అన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవెలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా ముంపు పెరుగుతుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ శాఖలతో ఫాలో అప్ అవుతూ త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హై వే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోగినేని గణపతి రావుకి ఘన నివాళులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలం వివిఎం బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోగినేని రమేష్, రామ్మోహన్ రావు ల తండ్రి గోగినేని గణపతి రావు, సంవత్సరీకాన్ని గంగాదేవి పాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, చీకటి చిన్న నరసింహారావు,మేకతొట్టి కాంతయ్య,మిట్టపల్లి కిరణ్, కమలాకర్ బిఆర్ఎస్ నాయకులు కనగాల వెంకటరావు, కనకాల సురేష్ బాబు, మందడపు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు పలకలు పెన్నులు పెన్సిల్లు బహుకరణ




**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 23 :** పట్టణానికి చెందిన లక్కినేని సత్యనారాయణ దాసు (దాసబ్బాయి) శ్రీకృష్ణ భవాని జ్ఞాపకార్థం గా కుమారుడు లక్కినేని సతీష్ మానవతా దృక్పథంతో అందరిలో నేనొకరిని అంటూ ముందు కొస్తూ తన వంతుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేటటువంటి నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు 50 పలకలు 200 పెన్సిల్స్ 100 పెన్నులు స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి స్ఫూర్తి కార్యాలయం నందు అట్టి మెటీరియల్స్ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులైనటువంటి పట్టణంలో గల విద్యానగర్ కు చెందిన చింతలపూడి కృష్ణ ద్వారా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కు అందజేసినట్లు లక్కినేని సతీష్ తెలిపారు అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు లక్కినేని సతీష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, చింతలపూడి కృష్ణ పాల్గొన్నారు.

# మత్స్యకారుల కుటుంబాలకు అండగా సొసైటీ నిలుస్తుంది



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
చెరువుమాధారం మత్స్యకారుల కుటుంబాలకు అండగా సొసైటీ నిలుస్తుందని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యం.డీ.ఖాసీం పేర్కొన్నారు.మండలం లోని చెరువుమాధారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున మొత్తం 30 మంది కుటుంబాలకు రూ.3 లక్షలను సోమవారం పంపిణీ చేశారు. సొసైటీ పాలకవర్గం మృతుల కుటుంబాలకు వెళ్లి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మత్స్య సొసైటీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా ఆర్థిక సహాయం ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,డైరెక్టర్. బలరాం,శేషయ్య తదితరులు పాల్గొన్నారు.